మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :157 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 03-11-2024 పేజీలు :4 వెల : 2రూ

# రెండో దశకు గ్రీన్ సిగ్నల్..




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెట్రో రెండో దశ పనులకు శ్రీకారం చుట్టింది రేవంత్ రెడ్డి సర్కార్. ఇందుకోసం ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో 196ని జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రెండో దశ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.24,269 కోట్లు కాగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.7,313 కోట్లను వెచ్చించనుంది. ప్రస్తుతం నగరంలో కొత్తగా 5 మార్గాల్లో మెట్రో రెండో దశ పనులు చేపట్టనున్నారు. కారిడార్ 4లో నాగోలు- శంషాబాద్ విమానాశ్రయం వరకు 36.8 కిలో మీటర్లు, కారిడార్ 5లో రాయదుర్గ- కోకాపేట వరకు 11.6 కిలో మీటర్లు, కారిడార్ 6లో ఎంజీబీఎస్ నుంచి చాంద్రయాణగుట్ట వరకు 7.5 కిలో మీటర్లు, కారిడార్ 7లో మియాపూర్ నుంచి పటాన్ చెరువు వరకు 13.4 కిలో మీటర్లు, కారిడార్ 8లో ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 7.1 కిలో మీటర్లు నిర్మించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.రెండో దశలో మొత్తం 116.4 కిలోమీటర్లు మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. అయితే అందులో మొదటగా పార్ట్ ఏ కింద 76.4 కిలోమీటర్ల మార్గానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశామని, పార్ట్ -బిలో నిర్మించనున్న శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 40 కిలో మీటర్ల మార్గానికి సర్వే జరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఇక హైదరాబాద్ మెట్రో ద్వారా ప్రస్తుతం రోజుకు దాదాపు 5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. రెండో దశ కూడా అందుబాటులోకి వస్తే రోజుకు మరో 8 లక్షల మంది మెట్రోలో ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# వారికే రూ.5 లక్షలు..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ వేగవంతమైంది. 4 వందల చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం.. 4 ఏళ్లలో 20 లక్షల మంజూరు లక్ష్యంగా ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. దీపావళి కానుకగా తొలివిడత ప్రతీ నియోజకవర్గంలో 3వేల 5 వందల ఇళ్లు కేటాయిస్తామని ఇటీవల కేబినెట్ నిర్ణయించింది. ఈ నెల 20 కల్లా లబ్దిదారుల ఎంపిక పూర్తి చేస్తామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. నిరుపేదలకు ప్రాధాన్యత ఇస్తూ 5, 6 తేదీల నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా గ్రామ కమిటీల ద్వారా పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ఉంటుందన్నారు. అందుకోసం ఒక యాప్‌ను డిజైన్ చేశామన్నారు. లబ్దిదారుల ఎంపికలో ప్రత్యేక యాప్ దే కీలకపాత్ర అన్నారు మంత్రి పొంగులేటి. ఆధార్‌తో సహా అన్నివివరాలు యాప్ లో పొందుపరుస్తారని వివరించారు.నాలుగు దశల్లో ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నారు. నాలుగు దశల్లో ఫౌండేషన్ కి లక్ష, రెండో దశలో 1.25 లక్షలు, మూడో దశలో స్లాబ్ కి 1.75, చివర దశల్లో లక్ష.. టోటల్‌గా 5లక్షలు లబ్దిదారుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తారు. మొదటి దశలో ఇళ్ల స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, రెండో దశలో లబ్దిదారులకు ఇళ్ల స్థలంతో పాటు ఇంటిని నిర్మించిస్తామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అదనపు నిర్మాణం అవసరం అనుకుంటే యజమాని తన సొంత ఖర్చుతో

2లో

# యూనివర్సిటీల్లో నూరు శాతం ప్రక్షాళన షురూ..

**నమస్తే హైదరాబాద్ :** ఉన్నత విద్యా మండలిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర యూనివర్సిటీలను నూటికి నూరు శాతం ప్రక్షాళన చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను మెరుగుపరచడం, విద్యా ప్రమాణాలను పెంచడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని యూనివర్సిటీ వీసీలతో సమావేశం నిర్వహించారు. గడిచిన పదేళ్లలో ఉన్నత విద్యా వ్యవస్థను పునరుద్ధరించడం అవసరం అని పేర్కొన్నారు. ఈ మేరకు కొత్తగా నియమితులైన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకృష్ణా రెడ్డితోపాటు అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్లను జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు.చాన్సలర్ పోస్టులకు ఎటువంటి ప్రభావం లేకుండా, మెరిట్, సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపికలు జరిపినట్లు సీఎం స్పష్టం చేశారు. చైర్మన్, వీసీలకు ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. గతంలో విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన వీసీల మాదిరిగా, నేటి వీసీలు కూడా విద్యారంగంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. యూనివర్సిటీల గౌరవాన్ని పెంచే దిశగా ప్రక్షాళన చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. యూనివర్సిటీల ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయాలని, అవసరమైతే



కన్సల్టెన్సీల సేవలు పొందాలని సూచించారు. వర్సిటీలకు ఉన్న నాణ్యతా ప్రమాణాలను పెంచే చర్యలను చేపట్టాలని సలహా ఇచ్చారు. వీసీలకు స్వేచ్ఛగా పని చేసే అవకాశం ఉంటుందని, ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతుందని చెప్పారు. అయితే, తప్పు జరిగితే తగిన చర్యలు తీసుకునే బాధ్యతను సైతం వీసీలపై ఉంచారు.ముఖ్యంగా యూనివర్సిటీలలో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, అలాంటి విద్యార్థులను గుర్తించి కౌన్సెలింగ్ ద్వారా సదుపాయం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. యూనివర్సిటీలను నూతన దిశగా తీసుకెళ్లడం ద్వారా విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడానికి పునాదులు వేయాలని విసిలకు సూచించారు సీఎం.

# ఉపాధి పనులకు 1372 కోట్లు: మంత్రి సీతక్క



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబరు 2 : ఉపాధి హామీ పనులకు మార్చి లోపు రూ.1372 కోట్లు నిధులు మంజూరు చేస్తామని మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. ఉపాధి హామీ పథకం కింద వచ్చే ఐదు నెలల్లో చేయాల్సిన పనులపై డీఆర్‌డీవోలతో శనివారం ఆమె వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. మహిళలకు ఉపాధి భరోసా, పంట పొలాలకు బాటలు, పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా ఉపాధి పనులు చేపట్టాలని సూచించారు. ఇందిరా మహిళాశక్తి పథకాన్ని విజయవంతం చేయాలని, ప్రతి మహిళను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# 100 రోజులన్నారు.. 300 రోజులైంది



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబరు 2 : ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల అమలు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలతోపాటు దేశాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఉద్యోగ నియామకాల అంశంలో సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సాధించిన ప్రగతిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సీఎం రేవంత్ శనివారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు స్పందించిన హరీశ్ రావు... సీఎం పేర్కొన్న అంశాలను తప్పుబడుతూ కౌంటరిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలనే కాక దేశాన్నే తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 1,61,000 పోస్టులు భర్తీ చేసిందన్నారు. కానీ ఈ నియామకాలపై సీఎం తప్పుడు ప్రచారం చేయడం దురదృష్టకరమని హరీశ్ వాపోయారు. ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉన్న నియామక పత్రాలను ఇచ్చి ఆయా నియామకాలు తామే చేసినట్టు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, ఇప్పటిదాకా కనీసం పది శాతం ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదని పేర్కొన్నారు. 2023 డిసెంబరు 9 నాటికి రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా.. అర్హులైన రైతుల్లో సగం కంటే ఎక్కువ మంది ఇంకా మాఫీ కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి రాష్ట్రంలో నెలకొంది అన్నారు. పెన్షన్, మహిళలకు ఆర్థిక సాయం, విద్యా భరోసా, పంట బోనస్, కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు తులం బంగారం, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ వాహనాలు వంటి ఏ ఒక్క హామీని ప్రభుత్వం ఇప్పటిదాకా నెరవేర్చలేదని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలు నెరవేరుస్తామని ప్రకటించారని, ప్రభుత్వ ఏర్పాటై 300 రోజులు కావొస్తున్న హామీలు నెరవేర్చలేకపోయారని తెలిపారు. రాష్ట్రంలో వాస్తవాలు ఇలా ఉంటే.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ మాత్రం తమ వైఫల్యాలను విజయాలుగా చూపించేందుకు విఫలయత్నం చేస్తూ దేశ ప్రజలను మభ్యపెట్టడం సిగ్గుచేటని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# 5న రాష్ట్రానికి రాహుల్



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబరు 2 ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఈనెల 5న రాష్ట్రానికి రానున్నారని, బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కుల గణనపై మేధావులు, పౌర హక్కు లు, విద్యార్థి, కుల సంఘాల నేతలతో జరిగే సమావేశంలో పాల్గొననున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తాను, సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకే ఆయన వస్తున్నారన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు

2లో

# వారికే రూ.5 లక్షలు..

నిర్మించుకోవచ్చన్నారు.ఇంటి యజమాని హక్కు మహిళల పేరిట ఉంటుందన్నారు. 16 శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిని సమీకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిన ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే ప్రయత్నం చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తొలివిడతా దాదాపు 28 వేలు కోట్ల ఖర్చు కావచ్చన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్ట్ కోసం బడ్జెట్‌లో 7వేల 740 కోట్లు కేటాయించామన్నారు. ఇంకా అవసరమైన నిధులను సమీకరిస్తామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు, తమ ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోవడంలేదన్నారు. కేంద్రం ఎంతిచ్చినా తీసుకుంటాం, ఏమీ ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామన్నారు. తల తాకట్టు పెట్టయినా సరే ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేస్తాం.. పేదవాళ్ల సొంతింటి కలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యం అన్నారు మంత్రి

# 5న రాష్ట్రానికి రాహుల్

మల్లికార్జున ఖర్గేనూ ఆహ్వానించామని, సమయం దొరికితే సమావేశంలో ఆయన కూడా పాల్గొనే ఆస్కారం ఉందని తెలిపారు. ఆ సమావేశంలో కుల గణనకు సంబంధించి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. గాంధీ భవన్‌లో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "దేశంలో ఏం జరుగుతున్నది అన్న దానిపై వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం ప్రధాని మోదీ ఎన్నడూ చేయలేదు. దానికి భిన్నంగా.. వాస్తవాలను తెలియాలని కోరుకునే వ్యక్తి రాహుల్‌గాంధీ. అందుకే కుల గణనపై కార్యక్రమంలో పాల్గొనేందుకు అంగీకరించారు. దీనినిబట్టే కుల గణనపై ఆయన చిత్తశుద్ధి స్పష్టమవుతోంది" అని వ్యాఖ్యానించారు. అలాగే, కుల గణనపై టీపీసీసీ తరపున ఈనెల 6 లేదా 7న అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని, నాయకుల సూచనలు, సలహాలను తీసుకుని వాటిలో సహేతుకంగా ఉన్నవి స్వీకరిస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ సహేతుకంగా, సజావుగా, ఎక్కడా బ్రేక్ రాకుండా జరగాలన్నదే ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 2) ప్రభుత్వ హాస్టల్లో ఉండే విద్యార్థులకు డైట్,కాస్మటిక్ చార్జీలు 40% పెంచినందుకు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మోదాల విజయ్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం పాలభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా పెంచని డైట్,కాస్మెటిక్ చార్జీలు పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40% చార్జీలు పెంచారని అన్నారు. డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధిచేకురుతుందని, అందుకని సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నాతి శ్రీనివాస్,కన్నెబోయిన నాగరాజు, ఫతేపురం రాకేష్, శీలా రవీందర్, రాము, నవీన్,ఎన్ ఎస్ యు ఐ సభ్యులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో వినియోగదారుల దినోత్సవం

ఘట్కేసర్ నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, ఏ డి ఈ విజయ్ కుమార్ రెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 3.11.2024 ఆదివారం రోజున ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ఘట్కేసర్ సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయం నందు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం జరుగును, కావున వినియోగదారులు అందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వినియోగదారులు తమ సమస్యలను, విజ్ఞప్తులను ఇవ్వచ్చని తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మండల దీక్ష



నమస్తే హైదరాబాద్ : కార్తీక మాసం మొదలు కావడంతో అయ్యప్ప దీక్షలు ప్రారంభమయ్యాయి. శనివారం చేవెళ్లలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పరిధిలోని రామన్నగూడ, మీర్జాగూడ, ఊరెళ్ళ గ్రామాలకు చెందిన 40 మంది అయ్యప్ప స్వామి భక్తులకు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా మాలధారణ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు దామోదర్ యాదవ్, సుబుద్ధి గౌడ్, తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... 41 రోజు పాటు కటోర నియమాలతో అయ్యప్ప స్వామి దీక్ష పాటిస్తూ శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకుని ఇరుముడి సమర్పించి దీక్ష విరమిస్తారని అన్నారు. దీక్ష తీసుకున్న భక్తులకు స్వామివారి దీక్ష నియమాలు పూజా విధానం గురించి వారు వివరించారు. భక్తిశ్రద్ధలతో మండల దీక్ష కొనసాగుతుందని గురు స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలధారులు పెద్దొల్ల దయాకర్, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, అభిలాష్ బాబు, చైతన్య రెడ్డి, శేఖర్ రెడ్డి, గాంధీ, అశోక్ రెడ్డి, కిరణ్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, శేఖర్, విష్ణు, కిరణ్ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల శ్రీరాములుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

లిదేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు జన్మదిన వేడుకలను దేవరుప్పుల మండలం,సింగరాజు పల్లి గ్రామ%శీ% జనగామ-సూర్యాపేట రహదారి పక్కన ఉన్న వివేర హెూటల్ లో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిపాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని నల్ల శ్రీరాములును శాలువాతో సన్మానించి,కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,కొడకండ్ల,పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,గిరగాని కుమార స్వామి,నాయకులు రెడ్డి రాజుల రమేశ్,పులిగిల్ల



వెంకన్న,లొడంగి అశోక్,మాసంపెల్లి సాత్విక్,అఖిల్,తదితరులు నల్ల శ్రీరాములుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మాదాపూర్ లో పర్యటించిన హైడ్రా డిప్యూటీ కలెక్టర్



నమస్తే హైదరా బాద్ ( శేరిలింగంపల్లి న్యూస్ ) ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం సీపీఎం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ లోని 41/14 సర్వే నంబర్లలో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించిన హైడ్రా డిప్యూటీ కలెక్టర్ విజయ్ కుమార్.సీపీఎం నాయకులు శోభన్, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోరుతూ వివరాలు తెలపగా తమ శాఖ నుండి చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు తెలిపారు.ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం ఏ విధంగా జరుగుతుందో డిప్యూటీ కలెక్టర్ కు సిపిఎం జోన్ కార్యదర్శి చల్లా శోభన్ జోన్ సభ్యులు కొంగరి కృష్ణ సీతారామయ్య మాణిక్యం వరుణ్ శ్రీనివాస్.ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శోభన్ మాట్లాడుతూ శేర్లింగంపల్లి మండలం పరిధిలోని ఖానా మెట్ విలేజ్ లో 41/14 సర్వే నంబర్లు మొత్తం 250 ఎకరాలకు సంబంధించిన ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం వివిధ సంస్థలకు కేటాయించిందని సిపిఎం శోభన్ తెలిపారు.సుమారుగా 70 ఎకరాల భూమి ఇంకా ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పటికీ అనేక పర్మిషన్లు తీసుకొని ప్రభుత్వ భూములనే లక్ష్యంగా చేసుకుంటూ ప్రైవేటు సర్వేనెంబర్లు వేసి 41/14లో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. గతంలో రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పడిన హైడ్రా కమిషన్ దృష్టికి తీసుకెళ్లగా కమిషన్ సభ్యులు శనివారం పర్యటించడం తమ పోరాటానికి బలాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. హైడ్రా పై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని ప్రభుత్వ భూముల రక్షణ కోసం హైడ్రాకు తమ పార్టీ వైపు నుండి సంపూర్ణ సహకారం ఉంటుందన్న సీపీఎం నాయకులు .

# ఉదయ్ ఆధ్వర్యంలో గంగారాంలో ఘనంగా సదర్ ఉత్సవాలు

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పొట్లచెరువు ఉదయ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహింహరు.చందానగర్ గంగారాం అన్నపూర్ణ ఎన్క్లేవ్ లో నిర్వహించిన ఈ ఉత్సవాలకు ముఖ్య అతిదులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్,ఎంబీసీ చైర్మన్ జైపాల్,బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్,శేరిలింగంపల్లి డివిజన్





కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మిర్యాల రాఘవరావు,సీనియర్ జర్నలిస్ట్ రవీందర్ రెడ్డి, బలగం హీరో ప్రియదర్శి, బిగ్‌బాస్ ఫేమ్ సోహైల్ లు పాల్గొన్నారు.ఇందులో భాగంగా దున్నపోతును వాడవాడలా డప్పుదరువుల మధ్య ఊరేగించారు. యాదవ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని సదర్ ఉత్సవాలను ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు వాసులు పి వెంకట్ రాజు,పి దినేష్, పి. దిలీప్, పీ వినీత్ పీ విశాల్,జి మహేందర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# మాతృశ్రీ నగర్ సమస్యలను పరిష్కారించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీకి వినతి

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : మాదాపూర్ డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శనివారం వివేకానంద నగర్ లోని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ నివాసంలో మాదాపూర్ డివిజన్ మాతృశ్రీ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కాలనీలో నెలకొన్నసమస్యలు డ్రైనేజీ ,వీధి దీపాలను ఏర్పాటు చేయాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలో ఇంకా మిగిలిన డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను



అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో మాతృ శ్రీ నగర్ కాలనీ వాసులు అనిల్ కావూరి, నాగరాజు, కిషోర్,విజయ్, చందు ,రమణ, గోపి, సతీష్ ,వంశీ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం

## – రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న సమయంలో నాణ్యమైన భోజనం అందించడం జరుగుందని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే అక్షయ పాత్ర ద్వారా వస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి బదులుగా గ్రామ పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సొంత నిధులు వెచ్చించి విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్షయపాత్ర భోజనం వల్ల విద్యార్థులకు పోషకాలు లభించడం లేదని ఎక్కడో దూర ప్రాంతాల్లో ఉదయం చేసుకొని అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తున్నారని, ఆ భోజనం రుచికరంగా లేకపోవడం వల్ల విద్యార్థులు ఇష్టంగా తినడం లేదన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలోచించి ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఉపాధ్యక్షుడు కరికె శ్రీనివాస్ , గ్రామస్తులు బేగరి అరుణ్ కుమార్, గ్రామ పెద్దలు సామ విఠల్ రెడ్డి, చింపుల మల్ రెడ్డి, కరికె మాణిక్యం, మాజీ సర్పంచ్ శ్యామలయ్య, జంగయ్య గౌడ్, సామ రాజిరెడ్డి, ఎదిరె రమేష్, బుచ్చయ్య గౌడ్, ఈశ్వర్, శ్రీనివాస్, రవీందర్, శ్రీ పాల్, రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగ దినోత్సవ వేడుకలు..



నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలంవిద్యుత్ ఏ ఈ ఉమా పత్రిక సమావేశం ఏర్పాటు చేసి రేపు 03-11-2024 ఆదివారం రోజున ఉదయం 10:00గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మోత్కుర్ సబ్ డివిజన్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రాంత విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో మండలం లోని రైతులు, వినియోగాదారులు అధిక సంఖ్యలో పాల్గొని,తమ తమ విద్యుత్ సమస్య లు అధికారులకు వినతి పత్రం ద్వారా తెలియపరిస్తే వెంటనే అక్కడ ఉన్న మా విద్యుత్ అధికారులు మీకు పరిస్కారం లభిస్తుంది కాబ్బట్టి మండలం లోని అన్ని గ్రామాలవినయోగదారులు ఇట్టి వేడుకలను విజయవంతం చేయాలని విద్యుత్ మండల అధికారి ఉమా విజ్ఞప్తి చేసినారు.

# కంది. శశిధర్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో ఇచ్చిన మాట ప్రకారం విద్యా వాలంటరీ కి ప్రతినెల గౌరవ వేతనం

నమస్తే హైదరాబాద్ : మోట కొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు కంది. శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది. అనిల్ కుమార్ రెడ్డి శ్వేతా రెడ్డి చైర్ పర్సన్ కంది.చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో నాంచారి పేట గ్రామానికి చెందిన విద్యా వాలంటరీ గంధమల్ల .మౌనికకి గౌరవ వేతనం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కంది. చంద్రకళా వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మీద పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం మా ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక హెడ్మాస్టర్ పి .రజిత సుజాత జ్యోతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఐడియల్ కిచెన్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క



నమస్తే హైదరాబాద్ : శంకర్‌పల్లి మండలం దొంతాన్‌పల్లి గ్రామ పరిధి ఐబీఎస్ కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఐడియల్ కిచెన్‌ను మంత్రి సీతక్క (అనసూయ) శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఐడియల్ కిచెన్ యాజమాన్యాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పామెన భీమ్ భరత్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పామెన జ్యోతి బీమ్ భరత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలి



నమస్తే హైదరాబాద్ : బహుజన రాజ్యాధికార పోరాటాన్ని ముందుకు తీసుకుపోవడానికి బహుజన సమాజ్ పార్టీ నాయకులు నిర్విరామ కృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భువనగిరి నియోజకవర్గ సమీక్ష సమావేశం అసెంబ్లీ అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. అనంతరం భువనగిరి మండల అధ్యక్షులుగా కేతావత్ రవి నాయక్, వలిగొండ మండల అధ్యక్షులుగా ఎడవల్లి చందు, పోచంపల్లి మండల అధ్యక్షులుగా మీసాల సైదులు లను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సల్ల బిక్షపతి, భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జ్ గుండు కృష్ణ గౌడ్, వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి చేగూరి అజయ్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా బెల్ట్ షాపులకు మందులు అందిస్తున్న వైన్ షాప్ యజమాను

నమస్తే హైదరాబాద్ : మండల కేంద్రంలోని వైన్ షాప్ యజమానులు సిండికేట్అయి గ్రామాలలో బెల్ట్ షాపులకు స్వేచ్ఛగా మందు విక్రయిస్తున్నారు. గ్రామాల్లోని బెల్ట్ షాపులకు అధిక ధరలకు విక్రయించి వైన్స్ షాప్ కు వచ్చిన ప్రజలకు వారికి కావలసిన వాటిని కాకుండా వేరేవి ఉన్నాయని చెప్పి పండుగ పూట ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇంత స్వేచ్ఛగా వైన్స్ యజమానులు వ్యవహరిస్తున్న చూసి చూడనట్టు పోతున్న ఎక్సైజ్ అధికారులు .ఈ చర్యకు ఎక్సైజ్ అధికారుల హస్తము ఉన్నదని ప్రజలు అంటున్నారు. గ్రామాలలో ప్రజలకు మధ్యానికి బానిసలుగా చేసేది వైన్ షాప్ యజమానులు మరియు ఎక్సైజ్ అధికారులని ప్రజలు అంటున్నారు పోలీస్ అధికారులు గ్రామాలలో బెల్ట్ షాపులను బంద్ చేసి ప్రజలను కాపాడాలని కోరుకుంటున్నారు.




# ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలి..

నమస్తే హైదరాబాద్ : తడిసిన ధాన్నాన్ని'ఏ'గ్రేడ్ కింద వెంటనే కొనుగోలు చేయాలి వలిగొండ నవంబర్ 2 రాయల్ పోస్ట్ న్యూస్: శనివారం మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రమును సిపిఎం వలిగొండ మండల బృందం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ చిత్తాపురం గ్రామంలో మార్కెట్ లో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. రైతులు మార్కెట్లలోకి ధాన్యాన్ని తీసుకువచ్చి నెలలు గడుస్తున్న ప్రభుత్వం నేటికీ కొనుగోలు చేయకపోవడం తో అకాల వర్షం వల్ల ధాన్యం మొత్తం తడిసి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని, చిత్తాపురం గ్రామంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని చిత్తాపురం గ్రామ రైస్ మిల్ కు కేటాయించకుండా వలిగొండ మిల్లుకు కేటాయించారని, దీంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, లారీల కొరత



లాంటి అనేక సమస్యలతో దాన్యం కొనుగోలు సక్రమంగా జరగయని, వెంటనే చిత్తాపురం గ్రామంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని చిత్తాపురం రైస్ మిల్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు. సన్నం వడ్లకు ఇస్తానన్న 500 రూపాయల బోనస్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చిత్తాపురం శాఖ కార్యదర్శి ఏటేల్లి నరసింహ, గోపరాజుపల్లి శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ, నాయకులు నాయకులు భూపతి రాములు, కందుల మచ్చగిరి, సర్వే వంశీ,ఏటేల్లి యాదయ్య,పద్మా రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## ఒక్కసినిమాతోనే పాపులర్..



సీనియర్ ఎన్టీఆర్ పక్కన ఉన్న ఆ కుర్రాడు ఎవరో తెలుసా..? ఇప్పుడిప్పుడే టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోగా అలరిస్తున్నాడు. ఇప్పటివరకు తెలుగులో అంతగా సినిమాలు చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం చాలా ఫేమస్ అయ్యాడు. ఆ మధ్యన ఎక్కువగా వార్తాలలో నిలిచాడు. హీరోగా నటించిన తొలి చిత్రం బాక్సాఫీస్ వద్ద అంతగా మెప్పించలేదు. కానీ సంచలనం వ్యాఖ్యలతో నెట్టింట పాపులర్ అయ్యాడు. అప్పట్లో అతడికి సంబంధించిన ఇంటర్వ్యూ వీడియోస్ తెగ షేర్ చేశారు నెటిజన్స్. కొద్ది రోజులపాటు నెట్టింట తన కామెంట్స్, ఇంటర్వ్యూలతో సందడి చేసిన ఈ హీరో ఇప్పుడు మాత్రం సైలెంట్ అయ్యారు. ఇంతకీ అతడు ఎవరో గుర్తుపట్టారా.. ? ఆ హీరో మరెవరో కాదండి.. ఎన్టీఆర్ పెద్ద కుమారుడు జయకృష్ణ తనయుడు నందమూరి చైతన్యకృష్ణ.బ్రీత్ సినిమాతో ఇటీవల హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు. ఈ మూవీ గతేడాది డిసెంబర్ 2న విడుదలైన ఈ సినిమా జనాలను అంతగా ఆకట్టుకోలేకపోయింది. కానీ ఈ మూవీ తర్వాత చైతన్యకృష్ణ ఇచ్చిన ఇంటర్వ్యూలతో ఒక్కసారిగా సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యాడు. ఆ మధ్యన చైతన్య కృష్ణ చేసిన కామెంట్స్ నెట్టింట తీవ్ర చర్చనీయాంశమయ్యాడు. అలాగే రాజకీయాలపై కూడా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. అలాగే ఈ హీరో పై ఓ రేంజ్ మీమ్స్ కూడా నడిచాయి.బ్రీత్ సినిమా కంటే ముందు చైతన్యకృష్ణ ఓ సినిమాలో కీలక పాత్ర పోషించాడు. 2003లో జగపతి బాబు హీరోగా వచ్చిన ధమ్ సినిమాలో నటించాడు. ఆ తర్వాత ఇండస్ట్రీకి దూరంగా ఉండిపోయాడు. దాదాపు 20 ఏళ్ల తర్వాత బ్రీత్ సినిమాతో మరోసారి జనాల ముందుకు వచ్చాడు. ఈ సినిమా తర్వాత కూడా చైతన్యకృష్ణ మరికొన్ని ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఆ చిత్రాలు షూటింగ్ జరుపుకుంటున్నాయి.



## నెల రోజులు గోధుమ పిండి రొట్టెలు తినకపోతే ఏమవుతుందో తెలుసా..?



మన ఆరోగ్యం ఎలా ఉంటుందో మన రోజువారీ జీవనశైలి, ఆహారపు అలవాట్లు నిర్ణయిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే.. చాలా మంది ఆహారం విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటుంటారు.. అయితే, భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా గోధుమ పిండిని విరివిగా వినియోగిస్తారు. గోధుమ బ్రెడ్, రొట్టెలు మన ఆహారంలో ముఖ్యమైనవి.. గోధుమ పిండితో ఇంకా అనేక రకాల వంటలను తయారుచేస్తారు. పరోటా.. పూరి, అలాగే పలు రకాల స్వీట్లు తయారు చేస్తుంటారు.. అందుకే.. చాలా మంది గోధుమ పిండితో ఇష్టమైన వంటలను తయారు చేసుకుని తింటారు.. వాస్తవానికి మైదా కంటే.. గోధుమ పిండి మంచిదే.. నార్త్ లో చాలా మంది రొట్టెలను తింటారుఅయితే, ఎక్కువ కాలం గోధుమ పిండితో చేసిన వంటలను తినడం ఆరోగ్యానికి మంచిది కాదని.. ఇది అనేక సమస్యలను కలిగిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. నెల రోజుల పాటు గోధుమ పిండి తినకపోతే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చో ఎప్పుడైనా ఆలోచించారా?.. ఇలా చేస్తే మీ ఆరోగ్యం ఎలా ఉంటుంది.. ఎలా మారి పోతుందో తెలుసుకోండి..

గోధుమ పిండిని తినకపోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

బరువు తగ్గుతుంది: గోధుమ పిండిలో ఫైబర్, ప్రోటీన్, విటమిన్ బి పుష్కలంగా ఉంటాయి. ఇది బరువు పెరగడానికి సహాయపడుతుంది. మీరు ఒక నెల గోధుమ పిండిని తినకపోతే, మీ బరువు తగ్గవచ్చు.. కానీ మీరు మీ ఆహారం నుంచి గోధుమ పిండిని పూర్తిగా తొలగించాలని దీని అర్థం కాదు. తరచుగా ప్రజలు గోధుమలకు దూరంగా ఉంటారు.. దీని లక్ష్యం త్వరగా పొట్ట %-% నడుము కొవ్వును తగ్గించడం..జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: గోధుమ పిండి రొట్టెలను ఎక్కువగా తినే వ్యక్తులు మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్‌తో సహా అనేక సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుందని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. నిజానికి, అన్నం కంటే గోధుమలతో తయారు చేసిన పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందుకే మీరు ఇలాంటి సమస్యలను ఎదుర్కోవచ్చు. మీరు గోధుమ పిండికి చాలా కాలం దూరంగా ఉంటే.. మీ జీర్ణక్రియ ఖచ్చితంగా మెరుగుపడుతుంది. మీరు రోటీలకు బదులుగా గోధుమ గంజిని తినవచ్చు.. ఇది ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పరిగణిస్తారు.

నెల రోజుల పాటు గోధుమ పిండిని తినకపోవడం మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను చూపే అవకాశాలూ లేకపోలేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడే ఫైబర్ కలిగి ఉంటుంది. అయితే, మీ ఆరోగ్యానికి ఎన్ని రోటీలు సరైనవన్న విషయాలను మీరు డైటీషియన్ సహాయంతో నిర్ణయించుకోవాలి.గోధుమలకు ప్రత్యామ్నాయం ఏమిటి..?

మీరు గోధుమ పిండి రోటీలు తినకూడదనుకుంటే.. మీరు దీని కోసం మల్టీగ్రెయిన్ పిండిని ఉపయోగించవచ్చు.. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. మీరు బార్లీ, మిల్లెట్, రాగి పిండి రోటీలను ఇంట్లో చేసుకుని తినవచ్చు.. ఇవి ఆరోగ్యానికి కూడా మంచివని నిపుణులు చెబుతున్నారు.

## ఈ ఎల్ఐసీ పాలసీతో ఎంతో ప్రయోజనం




రిటైర్మెంట్ తర్వాత పరిస్థితి ఏమిటి, ఖర్చులకు సరిపడే డబ్బులు ఎలా వస్తాయనే ఆందోళన అందరికీ ఉంటుంది. అయితే ప్రణాళికా బద్దంగా జీవనం సాగిస్తే మీకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉండవు. ఎల్ఐసీలోని జీవన్ ఆనంద్ పాలసీలో ప్రతి రోజూ రూ.45 పొదుపు చేస్తే 35 ఏళ్ల తర్వాత రూ.25 లక్షలు పొందే అవకాశం ఉంది. అంటే చిన్న పొదుపుతో జీవితానికి భరోసా లభిస్తుంది. లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ)లో జీవన్ ఆనంద్ పాలసీ అనేక ప్రయోజనాలను అందిస్తోంది.లైఫ్ ఎండో మెంట్ ప్లాన్. అంటే ప్రీమియం గడువు ముగిసిన తర్వాత కూడా బీమా కవరేజీ కొనసాగుతుంది. దీని ప్రీమియం చాలా తక్కువ. సామాన్యుల సైతం చాలా సులువుగా చెల్లించే అవకాశం ఉంది. రోజుకు కేవలం రూ.45 చొప్పున చెల్లిస్తే సరిపోతుంది. 35 ఏళ్ల తర్వాత 25 లక్షల రూపాయలు పొందే అవకాశం కలుగుతుంది. రిటైర్మెంట్ తర్వాత ఈ సొమ్ము మనకు ఆర్థిక భద్రత కల్పిస్తుంది. నిశ్చింతగా జీవించే వీలుంటుంది. జీవన్ ఆనంద్ పాలసీలో బోనస్, డెత్ బెనిఫిట్స్ తో పాటు యాక్సిడెంట్ డెత్, డిసేబిలిటీ రైడర్ కూడా ఉంది. పాలసీ ప్రీమియాన్ని చాలా సులువుగా చెల్లించవచ్చు. అలాగే రెండేళ్ల తర్వాత సరెండర్ చేయడానికి అవకాశం ఉంటుంది. దురదృష్టవశాత్తూ పాలసీదారుడు మరణిస్తే కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందుతుంది. ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యానికి గురైతే విడతల వారీగా బీమా మొత్తాన్ని పంపిణీ చేస్తుంది.జీవన్ ఆనంద్ పాలసీతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అదనపు బోనస్ లతో హామీ ఇచ్చిన మొత్తాన్ని అందజేస్తుంది.

పాలసీ కాలమంతా యాక్టివ్ గా ఉండేలా చూసుకోవడం వల్ల మెచ్యూరిటీ ప్రయోజనాలన్నీ అందుతాయి.

పాలసీదారులు మరణించిన సమయంలో నామినీకి బీమా మొత్తం చెల్లిస్తారు.

జీవిత కాలానికి రక్షణ లభిస్తుంది. బీమా చేయబడిన వ్యక్తికి జీవిత కాలం ఆర్థిక భద్రత అందిస్తుంది.

ఎంచుకున్న టర్మ్ పిరియడ్ ముగింపులో ఒకేసారి మొత్తాన్ని అందిస్తుంది.

పాలసీ తీసుకుకోవడానికి కనీస వయసు 18 ఏళ్లు, గరిష్టంగా 50 ఏళ్ల లోపు ఉండాలి.

ప్రతి నెలా రూ.1,358 ప్రీమియం చెల్లించడం (రోజుకు రూ.45) ద్వారా 35 ఏళ్లలో రూ.25 లక్షలకు పొందవచ్చు.

## ఆస్ట్రేలియా బిగ్ షాక్..



బోర్డర్ %-% గవాస్కర్ ట్రోఫీ కోసం టీమిండియా నవంబర్ 10న ఆస్ట్రేలియా వెళ్లనుంది. భారత జట్టు నేరుగా పెర్త్ చేరుకుంటుంది. అక్కడ నవంబర్ 22 నుంచి మొదటి టెస్ట్ ఆడనుంది. టీమిండియా పెర్త్ చేరకముందే.. ముగ్గురు ఆస్ట్రేలియా ఆటగాళ్ల కెరీర్ ప్రమాదంలో పడినట్లే. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ఆస్ట్రేలియా ఇంకా జట్టును ప్రకటించలేదు. కానీ, భారత్‌తో జరిగే 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆ ముగ్గురు ఆటగాళ్లకు అవకాశం దక్కడం కష్టమేనని భావిస్తున్నారు. ఈ ముగ్గురు ఆటగాళ్ల టెస్టు కెరీర్‌కు గ్రహణం..! ఆ ముగ్గురు ఆటగాళ్లలో కామెరాన్ బాన్‌క్రాఫ్ట్, మార్కస్ హారిస్, సామ్ కాన్స్టాస్ ఉన్నారు. స్థానిక మీడియా కథనాలను విశ్వసిస్తే, ఈ ముగ్గురిలో ఎవరికైనా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా జట్టులో చోటు దక్కడం కష్టం. వీరికి ఇలా జరగడానికి కారణం కూడా భారత జట్టు కావడమే పెద్ద విషయం. ముగ్గురూ ఓపెనింగ్ స్లాట్‌కు పోటీదారులు..ఈ ముగ్గురు ఆస్ట్రేలియన్ ఆటగాళ్లు ప్రస్తుతం ఆస్ట్రేలియా %ూా% తరపున భారతదేశం %ూా%తో ఆడుతున్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఈ ముగ్గురూ ఓపెనింగ్ స్లాట్ కోసం ప్రూవ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ, ఇండియా ఎ బౌలర్లపై ఈ ముగ్గురి దీనావస్థను చూస్తుంటే, సెలక్షన్ కమిటీ ఇప్పుడు ఎవరి పేర్లను పరిగణనలోకి తీసుకునేలా కనిపించడం లేదు.ఇండియా ఎపై విఫలమైతే కెరీర్ ప్రమాదంలో పడవచ్చు..!భారత్ ఎపై ముగ్గురు ఆస్ట్రేలియన్ ఆటగాళ్లలో ఏ ఒక్క ఆటగాడి ప్రదర్శన కూడా ఆశించిన స్థాయిలో లేదు. తొలి ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవని శామ్ కాన్‌స్టాస్ రెండో ఇన్నింగ్స్‌లో 17 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మార్కస్ హారిస్ తొలి ఇన్నింగ్స్‌లో 17 పరుగులు చేసినా రెండో ఇన్నింగ్స్‌లో 36 పరుగులకు మించి స్కోర్ చేయలేకపోయాడు. కెమెరాన్ బాన్‌క్రాఫ్ట్ గురించి మాట్లాడుతూ, అతను కూడా మొదటి ఇన్నింగ్స్‌లో తన ఖాతా తెరవని తర్వాత రెండవ ఇన్నింగ్స్‌లో 16 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాకు చెందిన ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లలో ఎవరూ ఆస్ట్రేలియా ఓపెనింగ్ స్లాట్‌లో చోటు సంపాదించడం లేదని ఈ గణాంకాలను బట్టి స్పష్టమవుతోంది. మరి, ఇదే జరిగితే ముగ్గురు ఆటగాళ్ల అంతర్జాతీయ కెరీర్ ప్రమాదంలో పడినట్టే.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..